


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శనివారం 31-1-2026 పేజీలు : 10


## కోట్లకు పడగలెత్తిన
# సునీల్ రావు

- తెలంగాణలోని ఏ నేతకు లేని అధునాతన భవంతి
- వందల కోట్లు అక్రమంగా సంపాదన
- కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు
- 42 డివిజన్లో డాక్టర్ రాజన్న భారీ ర్యాలీ

కరీంనగర్ టౌన్, జనవరి 30 (ప్రజాజ్యోతి): కరీంనగర్లో డొక్కు స్కూటర్ పై తిరిగిన మాజీ మేయర్ సునీల్ రావు వందల కోట్లు అక్రమంగా సంపాదించారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఫైర్ అయ్యారు. సునీల్ రావు వందల కోట్లు అక్రమంగా అర్జించి వందల కోట్లకు పడగలెత్తాడని మండిపడ్డారు. స్మార్ట్ సిటీ పేరిట వందల కోట్లు దోచుకొని తెలంగాణలో ఏ రాజకీయ నేత నిర్మించని విధంగా అధునాతన భవనాన్ని వందల కోట్లు పెట్టి నిర్మించుకున్నారని ఆరోపించారు. శుక్రవారం కరీంనగర్ లోన్ 42వ డివిజన్ భగత్ నగర్ లో డాక్టర్ రాజన్న నామినేషన్ దాఖలు చేసేందుకు వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళల కోలాటాలు నృత్య ప్రదర్శనలు వందలాది మంది డివిజన్ ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావ్ మాట్లాడుతూ సునీల్ రావు మేయర్ గా ఉన్న సమయంలో కరీంనగర్ ప్రజలను జలగలాగా పీకుతున్న అవినీతిపరుడు సునీల్ రావని ధ్వజమెత్తారు. ఆయన అవినీతి కరీంనగర్ ప్రజలందరికీ తెలుసు అని ఈసారి డివిజన్ ప్రజలు కార్పొరేషన్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి బండకేసి కొట్టాలని పిలుపునిచ్చారు. అలాంటి వ్యక్తికి రాజకీయాల్లో స్థానం ఉంచవద్దని ప్రజలంతా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ పేరిట వందల కోట్లు దోచుకొని నీతి వాక్యాలు మాట్లాడడం విచిత్రంగా ఉందన్నారు.

మిగతా 10లో...




## ముగిసిన నామినేషన్ల
# పర్వం..

- ఉపసంహారణ సమయానికి బీ ఫారాలు
- అభ్యర్థుల ఎంపికలో ప్రధానపార్టీల ఎత్తుగడ

కరీంనగర్, జనవరి 30 జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణ ముగిసింది. ఇక ప్రధాన రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఆశావహులు ప్రచారంపై దృష్టిసారించారు. కాగా నామినేషన్ల స్వీకరణ ముగిసినప్పటికీ ప్రధానపార్టీలు అభ్యర్థుల జాబితాను విడుదల చేయలేదు. తమకే టికెట్ వస్తుందనే నమ్మకంతో ఓవైపు ఆశావహులు నామినేషన్లు దాఖలు చేయగా...మరోవైపు నామినేషన్ల ఉపసంహారణ సమయం వరకు వేచిచూసే ఆలోచనతో ఆయా పార్టీలు ఉన్నాయి. ప్రత్యర్థి పార్టీల కదలికలు, ఆశావహులు, అభ్యర్థుల ఎంపికను క్షుణ్ణంగా గమనిస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల దాఖలుకు సమయం లేకపోవడంతో ఆశావహులు హైరానా పడుతూనే తమ నామినేషన్లను సమర్పించారు. నామినేషన్లు దాఖలు చేసుకోవాలని కొందరికి ఆయా పార్టీలు అంతర్గతంగా గ్రీనసిగ్నల్ ఇచ్చినప్పటికీ బీ ఫారాలు ఇచ్చే విషయంలో మాత్రం తాత్సారం చేస్తున్నాయి.



## నల్లగొండలో ఘనంగా
# లక్ష్మి నరసింహుని కళ్యాణం

- కళ్యాణ వేడుకల్లో ధరల దోపిడీ
- భక్తి పేరుతో భక్తుల జేబులు ఖాళీ
- ధరల పెరుదలతో భక్తుల అసంతృప్తి



# వన దేవతలను దర్శించుకున్న తహసిల్దార్ శ్రీనివాస్

**ధర్మారం,జనవరి30(ప్రజా జ్యోతి న్యూస్):** దొంగతుర్తి గ్రామంలో గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ దేవతలను ధర్మారం తహసిల్దార్ దురిశెట్టి శ్రీనివాస్ కుటుంబ సపరివార సమేతంగా దర్శించుకొన్నారు.వారికి కోయ పూజారులు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఛైర్మెన్ లైశెట్టి రాములు,మాజీ ఎంపీపీ కొడారి హన్మయ్య, ఉప సర్పంచ్ తమ్మడవేణి రాజయ్య,వార్డు సభ్యులు దాడి సదయ్య, కొమ్ము శ్రావణి పరమేష్,మాజీ ఎంపిటీసీ చొప్పరి చంద్రయ్య, అనుమాల సాగర్,పల్లపు ప్రసాద్,తమ్మడవేణి రవీందర్,మాజీ వార్డు మెంబర్ ముత్యాల శేఖర్, జుంజిపల్లి రమేష్,బాలసాని లింగయ్య, తిరుపతి గ్రామస్తులు,కమిటి సభ్యులు పాల్గొన్నారు.



# బోట్లవనపర్తిలో వనదేవతల జాతర



**ధర్మారం,జనవరి30 ( ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని బోట్లవనపర్తి గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు.దేవతల మొక్కులు చెల్లించడానికి వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.జాతరకు వచ్చిన భక్తులకు సమ్మక్క సారలమ్మ కమిటీ చైర్మన్ మోటపలుకుల అశోక్,సర్పంచ్ సంఘ రంజిత్ ఆధ్వర్యంలో అన్ని వసతులు కల్పించారు.సమ్మక్క సారలమ్మ కు కర్రే లక్ష్మణ్ 60 వేల విలువగల రెండు కమాన్ లు నిర్మించారు.గ్రామంలోని సమ్మక్క సారలమ్మ దేవతలకు నంది మేడారం సింగిల్ విండో మాజీ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా కమాన్ నిర్మించిన దాత కర్రే లక్ష్మణ్,మాజీ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి లను మాజీ సర్పంచ్ రెడపాక ప్రమీల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు పాకాల రాజయ్య,ఆకారి సత్యం,ఆవుల శ్రీనివాస్,నాడెం శ్రీనివాస్,మాజీ సర్పంచ్ రెడపాక ప్రమీల శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ వాలుక రామయ్య,మాజీ డైరెక్టర్ మోర కొమురయ్య,వైస్ ఛైర్మన్ ధారవేణి రమేష్, కోశాధికారి తాడురీ.రఘు వార్డు సభ్యులు రెడపాక లక్ష్మణ్, ఆకారి అనిల్,మాజీ వార్డు సభ్యులు రెడపాక పోచయ్య, కల్లెపెల్లి లింగయ్య, ధోనూరి చంద్రమౌళి,మోటపలుకుల రాజేశం,దుస. సంతోష్,బోట్ల సాధి,బోడిగా శ్రీనివాస్,బోట్ల శేఖర్,ధారవేణి మహేష్,కాల్వ ప్రశాంత్,బొంగానీ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు రహిత సమాజానికి అవగాహన ముఖ్యం

**చొప్పదండి, జనవరి 30 ( ప్రజా జ్యోతి):** కుష్టు రహిత సమాజానికి అవగాహన ముఖ్యమని జిల్లా అదనపు వైద్య ఆరోగ్య అధికారి సుధా రాజేంద్ర అన్నారు. చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం " స్పర్శ లెప్రసి అవేర్నెస్ క్యాంపియన్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లెప్రసీ రహిత సమాజాన్ని ఆవిష్కరించాలంటే ప్రతి ఒక్కరు కూడా వ్యాధి గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తొలి దశలోనే స్పర్శ లేని, రాగి రంగు లేదా తెలుపు రంగులో మచ్చలు గుర్తించి ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందుబాటులో ఉన్న చికిత్సను తీసుకోవాలన్నారు. అంగవైకల్యం గురికాకుండా కాపాడాలని ఈ వ్యాధితో బాధపడుతున్న వారిపై ఎలాంటివివక్షచూపవద్దనిఅన్నారు.కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అనూష, డాక్టర్ శ్రీ కీర్తన, డాక్టర్ సురేందర్, కమ్యూనిటీ హెల్త్ అధికారి వెంకటస్వామి, డిపిఎమ్ఓ ప్రకాష్, మహిళా పర్యవేక్షకురాలు జి.శ్రీదేవి, పర్యవేక్షకులు జాకీర్ హుస్సేన్, ల్యాబ్ టెక్నీషియన్ సూర్య, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముస్తాబాద్ మండలంలో ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు

**ముస్తాబాద్, జనవరి 30( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ నామాపూర్ లో శుక్రవారం ఈరోజు సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లచ్చలూ , మండల విద్యాశాఖ అధికారి రాజిరెడ్డి తెలిపారు. ప్రారంభ రోజున మహిళల విభాగానికి సంబంధించిన క్రీడా పోటీలు నిర్వహించగా, వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారిణులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు.మహిళల ఖో-ఖో పోటీల్లో నామాపూర్ జట్టు ప్రథమ స్థానం, చికోడ్ జట్టు ద్వితీయ స్థానం సాధించగా, మహిళల కబడ్డీ పోటీల్లో ముస్తాబాద్ జట్టు ప్రథమ స్థానం, అవునూర్ జట్టు ద్వితీయ స్థానం సాధించాయి. అథ్లెటిక్స్ విభాగంలో లాంగ్ జంప్‌లో పోతుగల్ క్లస్టర్‌కు చెందిన కుర్ర గీత ప్రథమ స్థానం, ముస్తాబాద్ క్లస్టర్‌కు చెందిన పుల్లూరు రచన ద్వితీయ స్థానం సాధించారు. షాట్‌పుట్‌లో బంధనకల్ క్లస్టర్‌కు చెందిన బుచ్చెల్లి హృతిక ప్రియదర్శిని ప్రథమ స్థానం,



నామాపూర్ క్లస్టర్‌కు చెందిన గొడుగు మానస ద్వితీయ స్థానం సాధించారు. 100 మీటర్ల పరుగుపోటీలో చికోడ్ క్లస్టర్‌కు చెందిన శ్రావణి ప్రథమ స్థానం, మద్దికుంట క్లస్టర్‌కు చెందిన మణి హర్షిణి ద్వితీయ స్థానం సాధించగా, 200 మీటర్ల పరుగుపోటీలో నామాపూర్ క్లస్టర్‌కు చెందిన వైష్ణవి ప్రథమ స్థానం, మద్దికుంట క్లస్టర్‌కు చెందిన మణి హర్షిణి ద్వితీయ స్థానం సాధించారు. ఈ కార్యక్రమంలో నామాపూర్ గ్రామ సర్పంచ్ మదాసు ఆంజనేయులు, ఉప సర్పంచ్ కొమురయ్య, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తలారి రాణి, క్రీడా పోటీల సహకార దాత ఎల్ల బాల్ రెడ్డి , పీఈటీలు అనిల్, శ్రీనివాస్, రాజశేఖర్, శ్యామ్, పరశురాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. విజేతలైన జట్లను నిర్వాహకులు అభినందించగా, పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారిణిని ప్రోత్సహించారు. ఈ సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ముస్తాబాద్ మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# భారీ ర్యాలీతో ఈర్ల స్వరూప శేఖర్ నామినేషన్



**సుల్తానాబాద్ జనవరి 30 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా ఈర్ల స్వరూప శేఖర్ శుక్రవారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించగా, పట్టణమంతా కాంగ్రెస్ జెండాలతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుగ్యాల సంతోష్ రావుతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామినేషన్ అనంతరం నేతలు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈర్ల స్వరూప శేఖర్ ముందుకు సాగుతారని తెలిపారు.ఒకటో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందిస్తామని అభ్యర్థి ఈర్ల స్వరూప శేఖర్ హామీ ఇచ్చారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు.

# బాధిత కుటుంబానికి కేంద్రమంత్రి ఆర్థిక సహాయం



**చొప్పదండి ,జనవరి 30 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణం లోని 12వ వార్డులో అగ్ని ప్రమాదంతో ఇల్లు పూర్తిగా దగ్ధం అవడం తో స్థానిక బిజెపి నాయకుడు, మాజీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి సమాచారం చేరవేశారు. బాధిత కుటుంబ సభ్యులతో బండి సంజయ్ ఫోన్ లో మాట్లాడి 2లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్,చల్ల అనుష్,సంబోజి సాయి, తాడూరి రామ కృష్ణ లు ఉన్నారు.

# అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం

**చొప్పదండి, జనవరి 30 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణం లోని 12వ వార్డుకు చెందిన బొడిగ వెంకన్న ఇల్లు శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంతో పూర్తిగా దగ్ధమైంది. కుటుంబంతో కలిసి సమ్మక్క సారక్క జాతరకు వెళ్లగా మధ్యాహ్నం తాళం వేసి ఉన్న ఇంటి లోపల మంటలు వ్యాపించాయి. చుట్టుపక్కల వారు ఇంటి యజమానికి తెలియజేసి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. సమాచారం అందడంతో కరీంనగర్ అగ్నిమాపక సిబ్బంది, స్థానిక పోలీసులు వచ్చి మంటలను పూర్తిగా ఆర్పివేశారు. బాధితుడు వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు.



# గుమ్లాపూర్ లో పౌర హక్కుల దినోత్సవం




**చొప్పదండి, జనవరి 30 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ మన్మిత్ సింగ్, గ్రామపాలనధికారి, గ్రామసర్పంచ్, గిర్దావర్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాజేందర్, వార్డు సభ్యులు,అంబేద్కర్ సంఘ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చొప్పదండి మర్లవాడలో చోరీ

**చొప్పదండి, జనవరి 30 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణంలోని మర్లవాడకు చెందిన అమరగొండ బీరయ్య ఇంట్లో 28 గ్రాముల బంగారం, 150 గ్రాముల వెండి చోరీ జరిగినట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. గురువారం రాత్రి సమ్మక్క సారక్క జాతరకు కుటుంబంతో కలిసి వెళ్లి రాత్రి అక్కడే బస చేశారు. శుక్రవారం ఉదయం తెల్లవారుజామున ఇంటికి తిరిగి వచ్చి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపులు పగలగొట్టి బీరువాలో ఆభరణాలు, పట్టా గొలుసులు అపహరించుకుని వెళ్లారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, క్లూస్ టీం వచ్చి వేలిముద్రలు సేకరించారని, నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్లు ఎస్సై నరేష్ రెడ్డి వివరించారు.

# భారీర్యాలీతోమామిండ్ల జమున-కనుకయ్యనామినేషన్

**వేములవాడ,జనవరి30: (ప్రజాజ్యోతి).**
వేములవాడ పట్టణం మున్సిపల్ ఎన్నికల్లో 26 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ,అభ్యర్థిగా,మామిండ్ల.జమనకనుకయ్యకౌన్సిలర్గానామినేషన్దాఖలు చేశారు. 26వవార్డునుండిమద్దతుదారులతోసహావార్డుప్రజలుభారీసంఖ్య లో ర్యాలీగా మున్సిపల్ ఆఫీసు వరకు వచ్చి మద్దతు తెలుపగా నామినేషన్ దాఖలు చేశారు... అనంతరంమామిండ్ల.జమున-కనుకయ్యమాట్లాడుతూగతంలోనావెన్నంటూఉండినాకుసహకరించిన, వార్డుప్రజలకుమళ్లీకూడాపిలవగానేఉత్సాహంతోనాకుమద్దతుగాఇంతదూరంవచ్చినాకుమద్దతుతెలిపిననావార్డుప్రజలకునాయకుడిగాకాదు,సేవకుడిగానేనుఅందుబాటులోఉంటూ వార్డు ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటూఎల్లవేళలాఅందుబాటులోఉంటానన్నాం..భారీమెజార్టీతో నన్నుగెలిపించాలని వార్డు ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని,26వ,వార్డు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో మంతెన. సంతోష్, చందనం.శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి,చిట్నేని. రాధకిషన్రావు,తీగల.హరీష్,పబ్బ.శ్రీకాంత్,మామిండ్ల.గంగరాజు,మామిండ్ల. దీపక్, కనపర్తి సుధాకర్,టిఆర్.ఎస్.పార్టీనాయకులు,వార్డు ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.



# కో ఆప్షన్ పదవులపై కసరత్తు

**-ఒక్కో పంచాయతీకి ఇద్దరు లేదా ముగ్గురు నియామకం**

**-వార్డు సభ్యులతో సమానంగా హోదా-నేతల చుట్టూ ఆశావహుల ప్రదక్షిణలు**




**కొనరావుపేట: జనవరి.30(ప్రజా జ్యోతి):**
గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసి నూతన పాలక వర్గాలు కొలువుదీరగా, కొందరు స్థానిక నాయకులు పంచాయతీల్లో ఉండే కోఆప్షన్ పదవులపై కన్నేశారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఇద్దరూ లేదా ముగ్గురు చొప్పున కోఆప్షన్ సభ్యు లుగా నియమించుకునే అవకాశం పంచాయతీరాజ్ చట్టం కల్పించింది. దీంతో ప్రభుత్వం కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు త్వర లోనే షెడ్యూల్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. షెడ్యూల్ వచ్చేలోపే కొత్త పాలకవర్గం మద్దతు కూడగట్టుకొని కోఆప్షన్ పదవులు దక్కించుకోవడానికి ఆశావాహులుఅప్పుడే ప్రయత్నాలుమొదలుపెట్టారు. **పంచాయతీకి ఇద్దరూ ముగ్గురు చొప్పున కో ఆప్షన్ సభ్యులు..** ప్రజల భాగస్వామ్యం పెం పొందించేందుకు స్థానిక సంస్థల్లో కోఆప్షన్ సభ్యులుగా వివిధ వర్గాల నుంచి ముగ్గురిని ఎన్నుకుంటారు. మండలంలో 28 గ్రామపంచా యతీలు ఉండగా కోఆప్షన్ సభ్యులుగా దాదాపు 80 మందికి అవకాశం ఉంటుంది. కోఆప్షన్ సభ్యులలో గతంలో గ్రామపంచాయతీలో పాలకవర్గాల్లో పనిచేసిన వారు ఒకరు, ఉద్యోగ విరమణ చేసిన వారు ఒకరు. గ్రామ సమైక్య అధ్యక్షురాలు ఒకరు ఉంటారు. కోఆప్షన్ సభ్యుడికి వార్డు సభ్యులతో సమాన హోదా, ప్రోటోకాల్ ఉంటుంది. చర్చల్లో పాల్గొనడం, సూచనలు ఇవ్వడం చేయవచ్చు. తీర్మానంపై ఓటువేసే హక్కు వీరికి ఉండదు.గ్రామపంచాయతీలో కోఆప్షన్ సభ్యుల స్థానాల భర్తీకి ప్రభుత్వం ఇంకా ఉత్తర్వులు వెల్లడించకపోయినా గ్రామాల్లో మాత్రం పదవు లు దక్కించుకోవడానికి ఆశావాహులు చేస్తున్న హడావుడి కోలాహలంగా మారింది. నామినేషన్ల ఉపసంహరణలు, ఏకగ్రీవాల సమయంలో కో ఆప్షన్ పదవుల ఆశలు చూపి అభ్యర్థులను పోటీ నుంచి తప్పించిన సందర్భాలు ఉన్నాయి. కోఆప్షన్ సభ్యుల నియామకానికి సంబం దించిన షెడ్యూల్ నోటిఫికేషన్ ఇంకా జారీకావలసి ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కొందరు, గెలుపునకు సహకరించామని మరికొందరు కోఆప్షన్ పదవులను ఆశిస్తున్నారు. గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాల చుట్టూ తిర గడంతోపాటు ఆయాపార్టీల ముఖ్యనేతల చుట్టూ కో ఆప్షన్ పదవుల కోసం ప్రదక్షి ణలు చేస్తున్నారు. దీంతో జిల్లాలోని గ్రామపంచా యతీలో కోఆప్షన్ల సందడి కనిపిస్తోంది.

# ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ తనిఖీ చేసిన సాధారణ, వ్యయ పరిశీలకులు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి- 30 (ప్రజాజ్యోతి ):**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రగుడు వద్ద ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ను జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ లో ఉన్న సిబ్బంది వద్ద ఉన్న వివిధ రిజిస్టర్లు పరిశీలించారు. వారికి పలు సూచనలు చేశారు ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ. 20 లక్షల డబ్బులు సీజ్ చేశామని, తదుపరి విచారణ కోసం పోలీసులకు అప్పగించామని అధికారులు తెలిపారు.తనిఖీలో నోడల్ అధికారులు నవీన్ కుమార్, భారతి తదితరులు ఉన్నారు.



# గనుల్లో మెరుగైన రక్షణ చర్యలు చేపట్టాలి

**- టీజీబీకేఎస్ ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య**



**రామగిరి, జనవరి 30 (ప్రజాజ్యోతి) :**
ఒసీపీ--1లో జరిగిన ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుడు అభిలాష్ (అప్రెంటిషిప్ ఫిట్టర్)ను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీ--3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య గోదావరిఖని ఏరియా హాస్పిటల్లో పరామర్శించి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పని స్థలాల్లో మెరుగైన రక్షణ చర్యలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. బాధితుడికి అందుతున్న వైద్య సౌకర్యాలపై వైద్యులను అడిగి తెలుసుకుని, త్వరితగతిన మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కాలుపై వాపు ఎక్కువగా ఉండటంతో శస్త్రచికిత్సకు కొంత ఆలస్యం అవుతుందని, వాపు తగ్గిన తర్వాత రెండు మూడు రోజుల్లో ఆపరేషన్ నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు. చికిత్స విషయంలో భయపడాల్సిన అవసరం లేదని బాధితుడికి ధైర్యం చెప్పి, అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలో ఒసీపీ--1 ఫిట్ సెక్రటరీ గిటుకు శ్రీనివాస్, బేస్ వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ భోగం పూర్ణాకర్, అసిస్టెంట్ సెక్రటరీ కొండ్ల మల్లేష్ పాల్గొన్నారు.

## యుఐడిఎఐ నిర్దేశించిన రుసుములే వసూలు చేయాలి

### అదనపు కలెక్టర్ బీఎస్ లత




**జగిత్యాల ప్రతినిధి, జనవరి 30 (ప్రజాజ్యోతి):** ఆధార్ సేవల కోసం యుఐడిఎఐ నిర్దేశించిన రుసుములను మాత్రమే వసూలు చేయాలని, అదనపు రుసుములు తీసుకున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని మండలాల ఆధార్ సెంటర్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఆధార్ కేంద్రంలో యుఐడిఎఐ నిర్ణయించిన ధరల పట్టిక (ప్రైస్ చార్ట్) స్పష్టంగా కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆధార్ నమోదు, సవరణల సమయంలో యుఐడిఎఐ నిర్దేశించిన డాక్యుమెంట్లు మాత్రమే అప్లోడ్ చేయాలని, విధి విధానాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. సేవల విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండాపారదర్శకంగావ్యవహరించాలనితెలిపారు. యుఐడిఎఐ కార్యాలయం నిర్వహిస్తున్న 'నియర్ సర్వే'లో అన్ని కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా పాల్గొని ఫిబ్రవరి 5లోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఈడీఎం మమత, టీజీటీఎస్ డీఎం చేతన్, ఆధార్ కేంద్రాల ఆపరేటర్లు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్





**ఎండపల్లి, జనవరి 30, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ శుక్రవారం మండలంలోని రాజారాంపల్లి సమ్మక్క సారలమ్మకు మొక్కులు సమర్పించారు. ముందుగా గ్రామ సర్పంచ్ సంగ రమేష్, మంత్రికి ఘన స్వాగతం పలుకుతూ, స్వయంగా ఎద్దుల బండి ఎక్కించుకొని, తొలుతూ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ ను తీసుకుపోయే సన్నివేశం పలువురు అభిమానుల్ని ఆకట్టుకుంది, తర్వాత గద్దెలపై కొలువైన సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం జాతరకు వచ్చిన భక్తులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, జాతరకు వచ్చిన మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ కు జాతర కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. రాజారాంపల్లిలో సమ్మక్క సారలమ్మ లకు మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎత్తు బంగారం సమర్పించుకున్నారు. రాజారాంపల్లి అభివృద్ధికి రూపాయలు 10 లక్షలు నిధులు కేటాయిస్తానని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగ రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు, పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

## 2027 గోదావరినది పుష్కరాల సౌకర్యాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### అధికారులతో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**మంథని, జనవరి 30 (ప్రజాజ్యోతి):** 2027లో గోదావరినదికి జరిగే పుష్కరాల సౌకర్యాల ఏర్పాట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంథని ఆర్ డి ఓ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు 2027 జూన్ 26 నుంచి 2027 జూలై 7 వరకు జరుగుతాయన్నారు. దీనికి సంబంధించి పెద్దపెల్లి జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన నది తీరంలో ఘాట్ ల నిర్మాణం, రోడ్ల విస్తరణ, లైటింగ్, భక్తులకు ఇతర సౌకర్యాలకు ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి కి ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, ఆర్ అండ్ బి ఈఈ భావ్ సింగ్, మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీఎం కప్ వాలీబాల్ పోటీలను ప్రారంభం



**ఎల్లారెడ్డిపేట జనవరి 30 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పల్లె ప్రకృతి వనంలో శుక్రవారం రోజున ఉదయము సీఎం కప్ వాలీబాల్ ,కబడ్డీ ,అథ్లెటిక్ పోటీలను ప్రారంభించిన బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సహారా బేగం మండల సర్పంచ్ల ఫోరం కన్వీనర్ దొమ్మటి నరసయ్య, అధికారులతో ప్రారంభించారు ,ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం కన్వీనర్ దొమ్మాట నరసయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి , ప్రవీణ్ నాయకులు చిన్ని బాబు గిరిధర్ రెడ్డి అధికారులు ఎంపీడీవో సత్తయ్య ఎంఈఓ కృష్ణ హరి తదితరులు పాల్గొన్నారు.

## బొప్పాపూర్ లో ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర



**ఎల్లారెడ్డిపేట జనవరి 30 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో ఘనంగా గ్రామపంచాయతీ పాలకవర్గం సమ్మక్క సారలమ్మ వార్షికోత్సవం నిర్వహించారు వివిధ గ్రామాల నుంచి భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు బొప్పాపూర్ గ్రామ సర్పంచి గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి పాలకవర్గం చెస్ డైరెక్టర్ కృష్ణ హరి మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు గోవర్ధన్ గౌడ్ దర్శించుకున్నారు.

## జిల్లా ఎన్నికల పరిశీలకులు రాక

**జగిత్యాలప్రతినిధి, జనవరి30, ప్రజాజ్యోతి..** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులుగా ఖర్టాడే కాళీచరణ్ సుదామ రావు ఐఎఎస్ జగిత్యాల జిల్లాకు నియమించబడగా జగిత్యాల లోని అతిథి గృహంలో సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు అందుబాటులో ఉంటారని ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఎవరైనా ఎన్నికలకు సంబంధించి ఏవైనా అంశాలు మరియు విషయాల గురించి అతిథి గృహంలో నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. లేదా ఫోన్ లో 7972697600 సంప్రదించగలరని తెలిపారు.



## కూరగాయల వ్యాపారికి రోడ్డు ప్రమాదం

### తీవ్ర గాయాలు

**ఎల్లారెడ్డిపేట డెదవరి 30 ప్రజా జ్యోతి :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బాకూరు పల్లె చెందిన సాధవేని శేఖర్ 30 కూరగాయల వ్యాపార ఎల్లారెడ్డిపేట సంతలో అమ్ముకొని వస్తూ ఉండగా బజాజ్ ప్లాటినం వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రమాదం జరిగినట్టుగా తలకు గాయమైనట్టు స్థానికులు తెలిపారు.



## 26వ వార్డు బీఎస్పీ అభ్యర్థిగా బిట్ల జ్యోత్స




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి 30 (ప్రజా జ్యోతి ):** సిరిసిల్ల పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో 20వ వార్డు అభ్యర్థిగా స్థానిక యువ నాయకురాలు బిఎస్పి బలపరిచిన అభ్యర్థి బిట్ల జ్యోత్స్న నామినేషన్ వేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని స్థానిక సమస్యలను పరిష్కరిస్తు వార్డు ను అభివృద్ధి చేస్తానని తెలియచేసారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## వనదేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి


### ప్రణవ్

**వీణవంక, జనవరి 30 (ప్రజాజ్యోతి) :** వీణవంక మండలం లో కుంకుమ భరణీ దేవతగా, కోట్లాది మంది కొంగు బంగారంగా కొలువై ఉన్న వనదేవతలు సమ్మక్క--సారలక్క తల్లుల ఆశీస్సులు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆకాంక్షించారు.శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో మేడారంగా జరుగుతున్న సమ్మక్క--సారలక్క జాతరకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతర కమిటీ సభ్యులు ప్రణవ్‌కు ఘన స్వాగతం పలికారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ, పోరాట పటిమకు, ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలిచిన సమ్మక్క--సారలక్క తల్లులను దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమర్థంగా ఏర్పాట్లు చేసిన జాతర కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రణవ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 33వ డివిజన్ బరిలో మార్షల్ దుర్గం నగేష్

### -కార్పొరేటర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు-సేవా కార్యక్రమాలే తన బలం అని స్పష్టం





**ఎన్టీపీసీ, (ప్రజాజ్యోతి), జనవరి 30:** రామగుండం నగరపాలక సంస్థ 33వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ డా. మార్షల్ దుర్గం నగేష్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. అనుచరులు, అభిమానులతో కలిసి ఎన్నికల కార్యాలయానికి చేరుకుని అధికారులకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కార్యాలయం పరిసరాలు నినాదాలతో కిక్కిరిసాయి.సామాజిక సేవా రంగంలో చురుకుగా పనిచేస్తూ ప్రజల్లో విశ్వాసం పొందిన నగేష్, ప్రజల అభ్యర్థన మేరకు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. కరోనా సమయంలో బాధితులకు నిత్యావసర సరుకులు, వైద్య కిట్లు అందించడమే కాకుండా, ఎవరూ ముందుకు రాని పరిస్థితుల్లో మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించి సేవాభావం చాటుకున్నారని స్థానికులు పేర్కొన్నారు.అన్నపూర్ణ కాలనీలో స్వంత నిధులతో ఏర్పాటు చేసిన 'సమత గ్రంథాలయం' ద్వారా పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, జ్ఞాన వనరులు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ, నిరుపేద యువతుల వివాహాలకు ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ, "సేవే నా ధ్యేయం. పదవికోసం కాదు, ప్రజల సమస్యల పరిష్కారానికే పోటీ చేస్తున్నాను. డివిజన్ సమగ్ర అభివృద్ధికి, పేదల సంక్షేమానికి ప్రజలు అవకాశం ఇవ్వాలి" అని కోరారు.నామినేషన్ కార్యక్రమంలో చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, నాస సునీత, తాళ్లపల్లి రవళి, జిమ్మిడి శాంతి కుమార్, చందనగిరి శంకర్, దుర్గం వెంకట నరసయ్య, రామటెంకి విశ్వనాథ్, కుమ్మరి మల్లేష్, దాసరి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి

**ఎండపల్లి, జనవరి 30 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి సమ్మక్క సారలమ్మ జాతర లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి శుక్రవారం పాల్గొన్నారు.జాతరకు విచ్చేసిన మద్దుల గోపాల్ రెడ్డి కి జాతర కమిటీ సభ్యులు,గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఈ



సందర్భంగా మండల ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని,వన దేవతలను వేడుకున్నారు,ఈ కార్యక్రమంలో రాజారాంపల్లి గ్రామ సర్పంచ్ సంగ రమేష్, గోడిసెలపేట సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్,కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు,

## నారాయణపూర్--కొదురుపాక సమ్మక్క సారలమ్మ జాతర లక్కీ డ్రా విజేతలు ప్రకటింపు


**సుల్తానాబాద్ జనవరి 30 ( ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్--కొదురుపాక గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో లక్కీ డ్రా ద్వారా ఆకర్షణీయమైన బహుమతులు అందజేశారు.ఈ లక్కీ డ్రాలో ఎలక్ట్రికల్ స్కూటీ మొదటి బహుమతిని నారాయణపూర్ అంబేద్కర్ కాలనీకి చెందిన కల్లేపెల్లి రాజేందర్ గెలుచుకున్నారు. అలాగే రెండో బహుమతిగా ఎల్‌ఈడి టీవీ తిరుపతికి దక్కింది.విజేతలకు ఉత్సవ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేయగా, గ్రామ సర్పంచ్ వారు ప్రత్యేకంగా అభినందించారు. భక్తుల సహకారంతో జాతర కార్యక్రమాలు



విజయవంతంగా కొనసాగుతున్నాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని వారు పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థుల నామినేషన్లు

**జమ్మికుంట జనవరి 30 ( ప్రజాజ్యోతి):** హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి జనసేన నాయకులు కృషి చేస్తున్నారు.. మున్సిపల్ ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు పల్లె మహేష్ గౌడ్, దేవి శ్రీనివాస్,గట్టు నారాయణ గౌడ్ సమక్షంలో హుజురాబాద్ మున్సిపల్ లోని 29 వార్డు జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బోరాగాల ప్రవీణ్, 14వ వార్డు తరుపున మేడుదుల మధు శుక్రవారం నామినేషన్ సమర్పించారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆశయాలను నెరవేర్చడానికి మేము అందరం కలిసిగట్టుగా కృషి చేసి జనసేన పార్టీ తరుపునా పోటీ చేస్తున్న ప్రవీణ్,మధు లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో



అజయ్,అనిల్, నరేష్, బాలు,రాజు, శ్రీను,హరీష్,అర్జున్, విష్ణు,తరిదరులు పాల్గొన్నారు.

# 48 ఏళ్ల చరిత్రలో లేని సమ్మక్క జాతర గొడవలు కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాకే మొదలు

## పాడి ఉదయానందన్ రెడ్డి




**వీణవంక, జనవరి 30, ( ప్రజా జ్యోతి ):** వీణవంక మండలం లో శుక్రవారం పత్రికా సమావేశంలో పాడి ఉదయ్ నందన్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.పవిత్రమైన సమ్మక్క-- సారలమ్మ జాతరను రాజకీయ లబ్ధి కోసం అపవిత్రం చేస్తున్నారని ఆరోపిస్తూ, ప్రజాస్వామ్య విలువలు, సంప్రదాయాలపై జరుగుతున్న దాడిగా అభివర్ణించారు. **48 ఏళ్ల సంప్రదాయాన్ని భంగం చేస్తున్న రాజకీయాలు:**48 సంవత్సరాలుగా ఎలాంటి గొడవలు, అల్లర్లు లేకుండా ప్రశాంతంగా కొనసాగుతున్న సమ్మక్క జాతర, కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాకే వివాదాలకు కేంద్రంగా మారిందని ఉదయానందన్ రెడ్డి అన్నారు.ఇది యాదృచ్ఛికం కాదని, పూర్తిగా బాధ్యతారాహిత్య పాలనకు, అధికార అహంకారానికి నిదర్శనమని తీవ్రంగా విమర్శించారు.**తాతల కాలం నుంచి మా భూమిలోనే జాతర:**తాతల కాలం నుంచి తరతరాలుగా తమ భూమిలోనే సమ్మక్క జాతర నిర్వహిస్తూ వస్తున్నామని తెలిపారు.ప్రజల విశ్వాసంతో, సంప్రదాయబద్ధంగా, శాంతియుతంగా జరుగుతున్న జాతరను రాజకీయ ప్రయోజనాల కోసం వేదికగా మార్చడం దుర్మార్గమని అన్నారు."మీ భూమిలో పెట్టుకొని జాతర చేసుకునే హక్కు మీకుంది. కానీ మా భూమిలోకి వచ్చి గొడవలు సృష్టించడం ఎందుకు?" అని కౌశిక్ రెడ్డిని నిలదీశారు.**మా తాత పేరు వాడుకొని రాజకీయాలు చేయొద్దు:**"మా తాత పేరు వాడుకొని రాజకీయాలు చేయొద్దు. ధైర్యం ఉంటే నీ తాత పేరు చెప్పుకొని ప్రజల్లోకి రా" అంటూ కౌశిక్ రెడ్డికి ఘాటు వార్నింగ్ ఇచ్చారు ఉదయ్ నందన్ రెడ్డి.తాతల పేర్లతో భావోద్వేగాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నాలను ప్రజలు ఇక సహించబోరని స్పష్టం చేశారు.**దళితులపై వ్యాఖ్యలన్నీ రికార్డుల్లోనే ఉన్నాయి.. సునీల్**ఈ సందర్భంగా కాంగ్రెస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సునీల్ మాట్లాడుతూ, దళితులపై గతంలో కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలన్నీ వీడియోలు, రికార్డుల రూపంలో ప్రజల ముందే ఉన్నాయని తెలిపారు.ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు తగిన సమాధానం ఇస్తారని వ్యాఖ్యానించారు.**పోలీసులపై దాడి ప్రయత్నాలు ఏ సందేశం:**పోలీసులు లా అండ్ ఆర్డర్ పరిరక్షణ కోసం వచ్చినప్పుడు వారిపై దాడికి ప్రయత్నించడం ద్వారా ప్రజలకు ఏ సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ఉదయానందన్ రెడ్డి ప్రశ్నించారు."పోలీసులు చేసే పని పోలీస్ చేస్తారు. చట్టం చేతుల్లోకి తీసుకోవడం ఎమ్మెల్యేకు శోభ కాదు" అని అన్నారు.**హైకోర్టు తీర్పులకూ లెక్కలేదా:**హైకోర్టు తీర్పులను కూడా లెక్కచేయకుండా ప్రవర్తించడం ప్రజాప్రతినిధికి తగునా? అని ప్రశ్నించారు.చట్టానికి అతీతంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు.

**కులాల పేరుతో దూషణలు ఎందుకు:**కులాల పేరుతో దూషించడం, విభేదాలు రెచ్చగొట్టడం ప్రజల మధ్య చిచ్చు పెట్టే చర్యలని అన్నారు ఉదయ్ నందన్ రెడ్డి.ఇలాంటి రాజకీయాలు రాష్ట్రానికి, ప్రాంతానికి ఏ మాత్రం మంచిది కాదని స్పష్టం చేశారు.**రోడ్లపై ధర్నాలతో ప్రజలకు ఇబ్బందులు:**రోడ్లపై ధర్నాల వల్ల సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అత్యవసర పనుల కోసం వెళ్లే ప్రజల గోసను ఎవరు పట్టించుకుంటారని ప్రశ్నించారు.ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేయొద్దు"నిన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత నీపై ఉంది" అని గుర్తు చేశారు.సొంత రాజకీయ ప్రయోజనాల కోసం పవిత్ర జాతరలను, ప్రజల శాంతిని భంగం చేయడం ఘోర తప్పిదమని వ్యాఖ్యానించారు.**పద్ధతి మార్చుకో... లేకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్తారు..**"ఈ దౌర్జన్య రాజకీయాలు, అరాచక ధోరణి వెంటనే మార్చుకో. లేకపోతే ప్రజలే తగిన సమయంలో తగిన తీర్పు ఇస్తారు" అంటూ పాడి ఉదయానందన్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# జమ్మికుంట 24వ వార్డులో మార్పు రాజకీయాలకు శ్రీకారం

**కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అరికిల్ల స్రవంతి భానుచందర్**

**ఆదరించండి వార్డు అభివృద్ధికి పాటుపడుతా**




**జమ్మికుంట, జనవరి30 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీ లోని 24వ వార్డు పద్మశాలి కాలనీ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అరికిల్ల స్రవంతి – భానుచందర్ శుక్రవారం నామినేషన్ వేశారు. దింతో ఎన్నికల సమీకరణలు మారుతున్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.నామినేషన్ అనంతరం స్రవంతి మాట్లాడుతూ...ఇన్నాళ్లుగా పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి దూరమైన 24వ వార్డులో ఈసారి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. ఎన్నికల సమయం వచ్చినప్పుడు మాత్రమే కనిపించే నాయకత్వానికి ప్రజలు విసిగిపోయారని, వార్డు ప్రజలకు అవసరమైనది మాటలు కాదు -- పనిచేసే ప్రతినిధి అని ఆమె పరోక్షంగా ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. కాలనీలోని తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం వంటి సమస్యలు సంవత్సరాలుగా అలాగే ఉండిపోయాయని అన్నారు. ప్రజల మధ్యే ఉండి సమస్యల పరిష్కారానికి పోరాడే నాయకత్వమే కాంగ్రెస్ పార్టీదని ఆమె చెప్పారు.ప్రజల ఓటు హక్కును నిర్లక్ష్యం చేసిన వారికే ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పబోతున్నారని, అభివృద్ధి కోసం నిజంగా కృషి చేసే వారికే మద్దతు లభిస్తుందని స్రవంతి ధీమా వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల్లో వ్యక్తిగత లాభాల కోసం రాజకీయాలు చేసే శక్తులకు కాకుండా, ప్రజా సంక్షేమాన్ని ముందుకు నడిపించే 'చేతి గుర్తు'కు ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. భారీ మెజారిటీతో గెలిపిస్తే 24వ వార్డును అభివృద్ధిలో ముందుండే వార్డుగా మార్చుతానని హామీ ఇచ్చారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలిపారు. 24వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి బరిలోకి దిగడంతో ప్రతిపక్షాల్లో చర్చ మొదలైందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# రాజరాంపల్లి లో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**ఎండపల్లి, జనవరి 30 ప్రజా జ్యోతి :** ఎండపల్లి మండలం రాజారాం పల్లి లోని మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఒక నిమిషం మౌనం పాటించి,అనంతరం,అక్కడి ప్రజలకు పండ్లు స్వీట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో రాయించు సదాశివ్ జి శ్రీనివాస్ లడ్డు సెట్ రవి కిరణ్ రావి కంతి సతీష్ రేణిగుంట సతీష్ సంతోష్ లక్ష్మణ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# మహా శివరాత్రి జాతర పోస్టర్లను ఆవిష్కరించిన ఇంచార్జి కలెక్టర్

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు ఆహ్వాన పత్రిక అందించిన ఆలయ, ఈ.ఓ, అర్చకులు**



**వేములవాడ,జనవరి,30: (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి, భీమేశ్వర స్వామి ఆలయం లో,ఈ నెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్న మహా శివరాత్రి జాతర పోస్టర్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. ఈ నెల 14వ తేదీ నుంచి వేములవాడలో నిర్వహించనున్న మహా శివరాత్రి జాతర పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆలయ ఈఓ రమాదేవి, అధికారులు, అర్చకులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆలయ ఈఓ, అర్చకులు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు..ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు వేములవాడలో మహా శివరాత్రి జాతరఉత్సవాలు నిర్వహించనున్నామనివెల్లడించారు..15 వ తేదీన మహా శివరాత్రి జాతర నిర్వహించనున్నామని తెలిపారు. జాతర సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లపై అధికారులను ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రణాళిక ప్రకారం అన్ని వసతులు కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, అర్చకులు, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు జుంబర్తి శంకరయ్య పదవీ విరమణ

**కోరుట్ల రూరల్ ప్రజాజ్యోతి జనవరి 30:** కోరుట్ల పట్టణంలోని ఎకిన్ పూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న జుంబర్తి శంకరయ్య పదవి విరమణ మహోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల మాజీ జెడ్పిటిసి తోట గంగాధర్, నారాయణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సమ్మక్క సారలమ్మ దేవతల కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి.

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**



**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 30 ( ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మిర్జంపేట్ గ్రామంలో గల సమ్మక్క సారలమ్మ దేవతలను ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు .శు క్రవారం రోజున దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేపట్టారు మొక్కులు అప్పగించారు .ఆయనను దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజనవేన సదయ్య. సర్పంచ్ పోచా ల..శైలజ సదానందం .మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం .అభివృద్ధి కమిటీ చైర్మన్. గూడెం జనార్దన్ రెడ్డి .జాతర కమిటీ చైర్మన్ ఉయ్యాల అశోక్. కమిటీ సభ్యులు .తదితరులు పాల్గొన్నారు.

# 2న సీఎం కప్ మండల స్థాయి పోటీలు

**కొడిమ్యాల,జనవరి 30,(ప్రజాజ్యోతి):** కొడిమ్యాల మండలానికి సంబంధించి 2025--26 సంవత్సరానికి గాను మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఫిబ్రవరి 2న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో స్వరూప,ఎంఈఓ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పి హైస్కూల్ గ్రౌండ్లో ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు.వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారని,క్లస్టర్ స్థాయిలో ఆన్లైన్ లో నమోదు చేసుకున్న క్రీడాకారులు మాత్రమే మండల స్థాయి పోటీలకు అర్హులని తెలిపారు.మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయి పోటీలకు పంపనున్నట్లు వారు తెలిపారు.

# జమ్మికుంట వార్డు కౌన్సిలర్ గా షబానా-సలీం నామినేషన్

**జమ్మికుంట, జనవరి30( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున షబానా--సలీం శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వార్డు అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలనే ధ్యేయంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నానని తెలిపారు. ఒక అవకాశం ఇచ్చి గెలిపిస్తే జమ్మికుంట మున్సిపాలిటీలో ఒకటో వార్డును నెంబర్ వన్ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఎత్తిన జెండాను దింపకుండా పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల్లో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించానని గుర్తు చేశారు. తన సేవలను గుర్తించి ధర్మారం ప్రజలు ఆశీర్వదించి ఈసారి అవకాశం కల్పించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షబానా--సలీం ప్రజలను కోరారు.



# నల్లగొండలో ఘనంగా లక్ష్మీ నరసింహుని కళ్యాణం

**- కళ్యాణ వేడుకల్లో ధరల దోపిడీ- భక్తి పేరుతో భక్తుల జేబులు ఖాళీ**

**- ధరల పెరుదలతో భక్తుల అసంతృప్తి**





**కొడిమ్యాల,జనవరి 30,(ప్రజాజ్యోతి):** మండలం నల్లగొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ లస్వామి ఆలయంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవం భక్తుల మధ్య ఘనంగాజరిగింది.ఆలయప్రాంగణంభక్తులతో కిటకిటలాడడంతో ఈ ఉత్సవం కన్నుల పండుగగా మారింది.కళ్యాణ మహోత్సవానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై స్వామివారినిదర్శించుకునిప్రత్యేకపూజలునిర్వహించారు.భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణంకళ్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు పూర్తిగా ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.భక్తుల గోవింద నామస్మరణతో ఆలయం మార్మోగింది.ధరల పెరుగుదలపై భక్తుల అసంతృప్తికళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులకుఅధికధరలభారంతగిలింది.కొబ్బరికాయలు,లడ్డులు,పులి హోర,స్వామివారికి ప్రీతిపాత్రమైన పట్టే నామాలు, కొరమీసాలు వంటి ప్రసాదాలు అధిక ధరలకు విక్రయించడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు.ధరల నియంత్రణలో నిర్వాహకులు నిర్లక్ష్యం వహించారన్న విమర్శలు వెల్లువెత్తాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాకల మాళవిక శ్రీకాంత్,దేవాదాయ శాఖ ఈవో వెంకన్న,అధికారులు అనూష,రాజమౌళి,సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ రాజు,నాయకులు రాజనర్సింగరావు,వివిధగ్రామాలసర్పంచులు,మాజీప్రజాప్రతినిధు లు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసానికి మార్గం - ఎంపీడీవో సుమంత్



**బుగ్గారం జనవరి 30(ప్రజాజ్యోతి):** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాకుండా శారీరక ఆరోగ్యానికి, క్రమశిక్షణకు, నాయకత్వ లక్షణాల అభివృద్ధికి దోహదం చేస్తాయని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సుమంత్ పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన సీఎం కప్ సెకండ్ ఎడిషన్ మండల స్థాయి క్రీడలను ఆయన ఘనంగా ప్రారంభించారు.పీడీ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించగా, క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేలా అధికారులు ప్రోత్సాహకరంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుమంత్ మాట్లాడుతూ -క్రీడలు యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచుతాయని, శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం పెంచుతాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా సమానంగా అవసరమని, విద్యార్థులు ప్రతిరోజూ వ్యాయామం, క్రీడల్లో పాల్గొనాలని సూచించారు.సీఎం కప్ వంటి పోటీలు గ్రామీణ ప్రాంతాల ప్రతిభను వెలికి తీయడానికి మంచి వేదికలని, ఇక్కడి నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు ఎదిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. క్రీడలు జట్టు భావన, నాయకత్వ గుణాలు, ఓర్పు, క్రమశిక్షణను పెంపొందిస్తాయని చెప్పారు. గెలుపు--ఓటములను సమానంగా స్వీకరించడం క్రీడాస్ఫూర్తి అని పేర్కొన్నారు.ఈ క్రీడల్లో అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో తదితర విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ అఫ్జల్ మియా, ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, సీఆర్పీ పురుషోత్తం, ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పొందవచ్చు

**మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య**



**కొనరావుపేట:జనవరి.30(ప్రజా జ్యోతి):** క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పొందవచ్చని కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య , అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సీఎం కప్ అట్లాంటిక్ ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లెల నుండి ప్రపంచ స్థాయికి క్రీడాకారులు ఎదగడానికి వారి నైపుణ్యాన్ని ప్రపంచానికి తెలియజేయడానికి సీఎం కప్ క్రీడా పోటీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని క్రీడలు శరీర దృఢత్వాన్ని పెంచడమే కాక అన్ని రంగాల్లో దోహద పడతాయని విద్యతో పాటు క్రీడల్లో రాణించి ప్రపంచ స్థాయికి ప్రతి క్రీడాకారులు ఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి సర్పంచ్ కాశీరాం మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ ఎంపీడీవో స్నిగ్ధ రెడ్డి ఎంఈఓ మురళి నాయక్ మార్కెట్ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి మందాల లింబయ్య నాయకులు జింక కరుణాకర్ బోయిని లింబయ్య రాస రవీందర్ రెడ్డి ఎస్ జి ఓ సంతోష్ పీటీలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంకను తగలబెడతా" వ్యాఖ్యలు ఖండనీయం

**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై.. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సునీల్ మండిపాటు**



**వీణవంక,జనవరి30 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన "వీణవంకను తగలబెడతా" అనే వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. సమ్మక్క--సారలమ్మ జాతర సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రజల్లో భయాందోళనలకు కారణమవుతున్నాయని వీణవంక కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సునీల్ తీవ్రంగా ఖండించారు.ఇ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ,ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే నుంచి ఈ తరహా మాటలు రావడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. నమ్మి ఓటేసిన ప్రజలనే బెదిరించేలా "తగలబెడతా" వంటి వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి పూర్తిగా విరుద్ధమని విమర్శించారు.సత్తా అంటే ప్రజలను భయపెట్టడం కాదని, సేవ చేయడం, సంయమనం పాటించడమే సత్తా లక్షణమని పేర్కొన్నారు. పవిత్రమైన సమ్మక్క--సారలమ్మ జాతర సమయంలో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా మాట్లాడటం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు.ప్రజా ప్రతినిధికి తగిన భాష కాదన్న విమర్శలు,రాజకీయ విశ్లేషకులు కూడా ఎమ్మెల్యే వ్యాఖ్యలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధి మాటలు శాంతి, భరోసా కలిగించాలి కానీ భయాన్ని సృష్టించకూడదని వారు అభిప్రాయపడుతున్నారు. "తగలబెడతా" వంటి పదాలు అధికార అహంకారాన్ని మాత్రమే చూపిస్తాయని విమర్శించారు.సమ్మక్క--సారలమ్మ జాతర కోట్లాది మంది భక్తుల విశ్వాసంతో జరిగే మహా పండుగ. అటువంటి సమయంలో రాజకీయ నాయకుల వ్యాఖ్యల వల్ల ఉద్రిక్తతలు తలెత్తితే శాంతిభద్రతలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వీణవంక మండల ప్రజలు ఎమ్మెల్యే వ్యాఖ్యలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు."మమ్మల్ని కాపాడాల్సిన నాయకుడే భయపెడుతున్నాడు""ఎమ్మెల్యే స్థాయికి తగిన సంయమనం అవసరం"అంటూ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తన వ్యాఖ్యలపై వెంటనే స్పష్టత ఇవ్వాలని, ప్రజల్లో కలిగిన భయాందోళనలను తొలగించేలా స్పందించాలని కాంగ్రెస్ పార్టీ వీణవంక మండల నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో మాటలకు బాధ్యత ఉంటుందని, ప్రజా ప్రతినిధులు సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని సునీల్ స్పష్టం చేశారు.

# జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో మహిళా నాయకత్వం

**22 వార్డు కౌన్సిలర్ బరిలో మంద రాధ**

**జమ్మికుంట,జనవరి30 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 22వ వార్డులో రాజకీయ వాతావరణం ఉత్సాహంగా మారింది. ఈ క్రమంలో మంద రాధ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలోకి దిగుతూ తన రాజకీయ ప్రవేశాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం నిరంతరం పనిచేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్య పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, రోడ్ల అభివృద్ధి, మహిళల సంక్షేమం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు.22వ వార్డు ప్రజల నుంచి మంద రాధకు మంచి స్పందన



లభిస్తుండగా, ఆమె పోటీతో వార్డు రాజకీయాల్లో కొత్త చైతన్యం నెలకొన్నట్లు స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# కళ్యాణం కమనీయం బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం



**బీర్పూర్, జనవరి 30 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని గుట్టపై కొలువైన శ్రీలక్ష్మీనృసింహస్వామి కల్యాణ మహోత్సవం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణ లతో స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణానికి వేలాది సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కల్యాణానికి ముందు ఉత్సవ మూర్తులను ఆలయం చుట్టూ పల్లకిలో ఊరేగించారు. అనంతరం స్వామివారి ధ్వజస్తంభం వద్ద గరుడ ప్రసాద పూజలు చేశారు. సంతానం కావాలనుకునే దంపతులకు గరుడముద్దలు అందించారు. ఆలయ అర్చకులు పెద్ద సంతోష్, చిన్న సంతోష్ మధుకుమారాచార్యులు, హేమంత్ కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు జాతరకు అంకురార్పన చేశారు. పుట్టమన్ను తీసుకొచ్చి, నవధాన్యాలను పాలికల్లో ఉంచి దేవతలను ఆహ్వానించారు. సర్పంచ్ ఎలమట్ల హరీష్ , జగిత్యాల డి.ఎస్.పి రఘు చందర్ మాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, మాజీ కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచంద్రావు, ఈవో సంకుటాల శ్రీనివాస్, ఆలయ రెనవేషన్ కమిటీ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్ , చల్ల లక్ష్మణ్ , మండలంలోని సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, గ్రామాల ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



# ప్రజా జ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన గంగాధర ఎస్ఐ బి. వంశీ కృష్ణ



**గంగాధర జనవరి 30:(ప్రజా జ్యోతి):** ప్రజా జ్యోతి తెలుగు జాతీయ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం గంగాధర పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బి. వంశీ కృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ మల్లేశం పాల్గొన్నారు.

# మీర్జంపేట్ సమ్మక్క, సారలమ్మ దేవతలకు మొక్కులు చెల్లించిన ఏసిపి గజ్జికృష్ణ



**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 30 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని మీర్జంపేట్ గ్రామంలో గల సమ్మక్క సారలమ్మ. దేవతలను .పెద్దపల్లి ఏసిపి గజి కృష్ణశుక్రవారం రోజున దర్శించుకుని మొక్కులు చెల్లించారు .ఈయన వెంట ఎస్సై వెంకటేష్ .ఏ ఎస్ ఐ. నీలిమ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన కు కృషి

**గ్రామ సభలో గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్**

**ఎండపల్లి,జనవరి 30 (ప్రజా జ్యోతి):** మండలంలోని గుల్లకోట గ్రామంలోని ప్రతి వార్డులోని సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన రోడ్డు సౌకర్యాలు, వీధి దీపాలు మెరుగుదల తదితర అంశాలపై చర్చించారు,ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాసరావు ఉపసర్పంచ్ అరిగేల జయవ్వ,వార్డు సభ్యులు రామగిరి రజిత,చెనేల్లి వేణు పాలకుర్తి తిరుపతి,మడ్డి సౌజన్య గొల్లపెల్లి నాగలక్ష్మి,బిసగోని అంజలి,గౌరు చంద్రమౌళి, జైనపురం తిరుపతి,మూల ప్రశాంత్,ఓరగంటి లావణ్య,జక్కుల సౌజన్య, ఉపాధి హామీ సహాయకులు పొన్నం రాజు,ప్రాథమిక,,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,వైద్య సిబ్బంది,వ్యవసాయ విస్తరణ అధికారిని లావణ్య,అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు,మహిళా సంఘాల ప్రతినిధులు,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీయడమే సీఎం కప్ క్రీడా పోటీలు

## - రసవత్తరంగా సాగిన సీఎం కప్ మండల స్థాయి,క్రీడకారుల ఎంపిక

## -వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి




**ఎండపల్లి.జనవరి 30, ప్రజా జ్యోతిః**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ (రెండవ విడత)మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలు ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి తహశీల్దార్ అనిల్ కుమార్ ఎంపీడీఓ కృపాకర్ స్థానిక సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి, పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ప్రజాప్రతినిధులు,నాయకులుపాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరచడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడం తద్వారా ఆరోగ్య తెలంగాణను ఏర్పాటు చేయటంలో ముందడుగు వేయడం విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలు గల క్రీడాకారులను వెలికి తీయడం ఈ సీఎం కప్ ఉద్దేశమని తెలిపారు.స్థానిక సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు ఆటల్లో కూడా చురుకుదనంగా ఉండాలని,క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు.తదుపరి మండల తహశీల్దార్ ఎ.అనిల్ కుమార్ మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు చాలా మట్టుకు మొబైల్ ఫోన్ లకు అలవాటు పడడం ద్వారా క్రీడలు రాణింపు తగ్గిందని,ఈ విషయంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని హితవు పలికారు.మండల విద్యాధికారి హరికృష్ణ మాట్లాడుతూ మన మండల స్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడా పోటీల ఎంపికలకు 250 మంది నమోదు చేసుకున్నారని దానిలో నేరుగా నియోజక వర్గం స్థాయికి ఎంపిక కాబడిన వారు మినహాయించి నేడుమండల స్థాయి క్రీడా పోటీలకు వచ్చిన వారు దాదాపు 58 మంది ఉన్నట్టుగా,వాటిలో వాలీబాల్, అథ్లెటిక్స్,ఖో-ఖో క్రీడల. విద్యార్థులు ఉన్నారని తెలిపారు. పోటీలను ఆరంభించే క్రమంలో స్థానిక సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి,మండల స్థాయి అధికారులు,నాయకులు పీసీసీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ క్రీడాంశాల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులను నియోజక వర్గ స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృపాకర్ తెలియజేశారు.



# 26వ వార్డ్ బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి మామిండ్ల అమర్ష, లక్ష్మీరాజం, నామినేషన్

**వేములవాడ, జనవరి, 30:(ప్రజాజ్యోతి ):**
వేములవాడ,పట్టణంలోనిభగవంతరావునగర్,26వ,వార్డ్,అభ్యర్థిగా,మామిండ్ల.అమర్షలక్ష్మీరాజం,శక్రవారంరోజున,అట్టాహాసమగా, తనమద్దత్తుదారులతో,నామినేషన్వేశారు. ఈసందర్భముగాఅమర్ష లక్ష్మీరాజం,మాట్లాడుచు,26వ,వార్డ్నుకేంద్రమంత్రి,బండి.సంజయ్కుమార్,ప్రతాప.రామక్రిష్ణ,ఆశీస్సులతో,అన్నివిధాల,అభివృద్ధిచేస్తాం,వార్డ్ప్రజలుకుఏ,సమస్యవచ్చిన,నాసమస్యగాభావించి,పరిష్కారంచేస్తాను,నేనుమొట్టమొదటగాచిన్నవయసులో,మీఆశీషులతోబీజేపీఅభ్యర్థిగాపోటీచేయుచున్నాను,చదువుకున్న,విద్యావంతురాలుగాఅన్నివిధాలప్రజశ్రేయంచుకొరకు,పాటుపాడుతననిచెప్పారు. ఇట్టికార్యక్రమంలోబీజేపీసీనియర్నాయకులు,అన్నం.నరసయ్య,మామిండ్ల. వేణు, మామిండ్ల. మల్లయ్య, మద్దత్తు దారులు, అభిమానులు, పాలుగోన్నారు.





# బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**కరీంనగర్ టౌన్, జనవరి 30( ప్రజాజ్యోతి):**
42వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖలీద్ ఆలీ వారి అనుచరులు 20 మందితో కలిసి మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వీరికి ఎమ్మెల్యే గంగుల పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఖలీద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ నాయకత్వంలో నగరం ఎంతగానో అభివృద్ధి చెందిందని.. ఈ రెండేళ్ల కాంగ్రెస్ , బిజెపి ప్రభుత్వాల పాలనలో కరీంనగర్ ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని. కరీంనగర్ అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ ద్వారానే అభివృద్ధి చెందుతుందని .. మాజీమంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ నాయకత్వంలో పనిచేయాలని పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే నివాసంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట మాజీ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు, నాయకులు నందెల్లి మహిపాల్, మైనార్టీ నగర శాఖ అధ్యక్షులు మీర్ షౌకత్ అలీ, అర్బన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, మైనార్టీ పట్టణ యువత అధ్యక్షులు నవాజ్ హుస్సేన్, నాయకులు సుధాకర్ రావు, ఎండి గౌసుద్దీన్, సిద్ధిక్, సోయబ్ , కబీర్ ఖాన్, ఇర్ఫాన్, సైఫ్, ఫరూక్, అయూబ్, అంజద్, అఫ్జల్ తదితరులు ఉన్నారు.



# వినూత్నంగా జన్మదిన వేడుకలు



**కథలాపూర్, జనవరి 30(ప్రజాజ్యోతి):**
సమాజానికి ఉపయోగపడే విధంగా జన్మదిన వేడుకలను వినూత్నంగా నిర్వహించి ఆ విద్యార్థి తల్లిదండ్రులు ఆదర్శంగా నిలిచారు. కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి చెందిన పొడేటి అర్జున్ వనజ దంపతుల కుమారుడు అఖీర నందన్అదే గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1తరగతి చదువుతున్నాడు. శుక్రవారం అఖీర నందన్ జన్మదినం కార్యక్రమాన్ని ఇటీవల గ్రామ సర్పంచ్ చిందం సుధాకర్ 'కేకు వద్దు పుస్తకం ముద్దు' అనే పిలుపు మేరకు ఆడంబరాలకు దూరంగా విద్యార్థులు అవసరమైన వస్తువులతో పాటు గ్రంథాలయ పుస్తకాల కొరకు రూ.1016 లను విరాళంగా అందజేశారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసి పాఠశాల విద్యార్థులకు భోజనం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తినిస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబటి రవి, రమేష్, ఉపాధ్యాయులు సాయిరెడ్డి, శివకుమార్, ప్రశాంత్, శిరీష, శ్రావణి రాజేశ్వరి, సౌమిక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సమ్మక్క సారక్క జాతర

**కోనరావుపేట: జనవరి.30(ప్రజా జ్యోతి):**
కొనరావుపేట మండలంలోని శివంగాలపల్లి గ్రామంలో సమ్మక్క సారక్క జాతర ఘనంగా జరిగింది.



వనదేవతలకు భక్తులు బంగారం సమర్పించి మొక్కులుచెల్లించుకున్నారు. గ్రామంలో ఇంటింటా బోనాలు తీసి అమ్మవారికి సమర్పించారు. మండల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవార్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్,సర్పంచ్ అంబాటి చైతన్య శేఖర్, మోతే గంగారెడ్డి, సుద్దాల మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజ్ ,గొట్టే రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

# 14వ వార్డు నుంచి ఇండిపెండెంట్‌గా ఎంఏ సాబీర్ బరిలోకి

**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), జనవరి 30:**
పెద్దపల్లి పట్టణంలోని 14వ వార్డు నల్ల పోచమ్మవాడ నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎంఏ సాబీర్ నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ప్రకటించారు. వార్డు అభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు తెలిపారు.ప్రాంతంలో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాల సమస్యలు కొనసాగుతున్నాయని, వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రతినిధిగా సేవలందించడం తన ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.



# కోట్లకు పడగలెత్తిన సునీల్ రావు

-తెలంగాణలోని ఏ నేతకు లేని అధునాతన భవంతి -వందల కోట్లు అక్రమంగా సంపాదన

-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

-42 డివిజన్లో డాక్టర్ రాజన్న భారీ ర్యాలీ

**కరీంనగర్ టౌన్, జనవరి 30 (ప్రజాజ్యోతి):** కరీంనగర్లో డొక్కు స్కూటర్ పై తిరిగిన మాజీ మేయర్ సునీల్ రావు వందల కోట్లు అక్రమంగా సంపాదించారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఫైర్ అయ్యారు. సునీల్ రావు వందల కోట్లు అక్రమంగా అర్జించి వందల కోట్లకు పడగలెత్తాడని మండిపడ్డారు. స్మార్ట్ సిటీ పేరిట వందల కోట్లు దోచుకొని తెలంగాణలో ఏ రాజకీయ నేత నిర్మించని విధంగా అధునాతన భవనాన్ని వందల కోట్లు పెట్టి నిర్మించుకున్నారని ఆరోపించారు. శుక్రవారం కరీంనగర్ లోని 42వ డివిజన్ భగత్ నగర్ లో డాక్టర్ రాజన్న నామినేషన్ దాఖలు చేసేందుకు వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళల కోలాటాలు నృత్య ప్రదర్శనలు వందలాది మంది డివిజన్ ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావ్ మాట్లాడుతూ సునీల్ రావు మేయర్ గా ఉన్న సమయంలో కరీంనగర్ ప్రజలను జలగలాగా పీకుతున్న అవినీతిపరుడు సునీల్ రావని ధ్వజమెత్తారు. ఆయన అవినీతి కరీంనగర్ ప్రజలందరికీ తెలుసు అని ఈసారి డివిజన్ ప్రజలు కార్పొరేషన్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి బండకేసి కొట్టాలని పిలుపునిచ్చారు. అలాంటి వ్యక్తికి రాజకీయాల్లో స్థానం ఉండవద్దని ప్రజలంతా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ పేరిట వందల కోట్లు దోచుకొని నీతి వాక్యాలు మాట్లాడడం విచిత్రంగా ఉందన్నారు. సునీల్ రావ్ బాగోతాన్ని వీడియోలతో సహా నిజాయితీపరుడు మాజీ ఎమ్మెల్యే గోనే ప్రకాష్ రావు బయటపెట్టిన సునీల్ రావుకు సిగ్గు రాలేదని మండిపడ్డారు. కరీంనగర్ లో బిల్డింగ్ కట్టినా అపార్ట్మెంట్ కట్టినా దుకాణం పెట్టినా దౌర్జన్యంగా కప్పం వసూలు చేసిన అవినీతిపరుడు అక్రమార్కుడు సునీల్ రావని విమర్శించారు. ఇతరుల జేబులో చేతులు పెట్టి డబ్బులు లాక్కున్న గజదొంగ సునీల్ రావని ఆరోపించారు. 42వ డివిజన్లో కాంగ్రెస్ నుంచి డాక్టర్ రాజన్న పోటీ చేస్తుండడంతో సునీల్ రావులో వణుకు మొదలైందని ఓడిపోత నని భయంతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. సునీల్ రావుకు డివిజన్ ప్రజలు కారు కాల్చి వాత పెట్టి బండకేసి కొట్టాలని అలాంటి వ్యక్తిని



చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మళ్లీ గెలిస్తే సునీల్ రావు అవినీతి మరింత రెట్టింపు అవుతుందని ప్రజలంతా విషయం గుర్తు పెట్టుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆఫీసర్ గా పని చేసిన మంచి వ్యక్తి నిజాయితీపరుడు డాక్టర్ రాజన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నీతిగా నిజాయితీగా సేవలందిస్తారని రాజేంద్రరావు పేర్కొన్నారు. తనపై వ్యక్తిగతంగా దూషణలకు దిగుతూ ఆరోపణలు చేయడం దారుణమని ఆయనకు రాజకీయ విలువలు లేవని ఎవరిని పడితే వారిని ఇష్టమొచ్చినట్లు తిట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నారని మండిపడ్డారు. మా తండ్రి జగపతిరావు దగ్గర శిష్యుడిగా పనిచేసి మా కుటుంబానికి వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. డివిజన్ ప్రజలు కూడా ఆయన నమ్మడం లేదని ఆయనకు ఓటమి భయం పట్టుకుందని రాజేంద్రరావు పేర్కొన్నారు. కరీంనగర్ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో చిత్తుచిత్తుగా సునీల్ రావు ఓడిపోవుతున్నారని తెలిపారు. నీతిగా నిజాయితీగా వ్యవహరించే డాక్టర్ రాజన్నను అత్యధిక మెజార్టీతో ప్రజలంతా గెలిపించాలని కోరారు. అవినీతిపరుడు అక్రమార్కుడు సునీల్ రావు నుంచి డివిజన్ ను ప్రజలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాజన్న గడ్డం విలాస్ రెడ్డి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ బట్టు వరప్రసాద్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ



**రాజన్న సిరిసిల్ల జనవరి 30 (ప్రజాజ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట మండలాల్లో పర్యటించి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వసతులను గురించి తెలుసుకొని స్థానికంగా ప్రజలకు అన్ని రకాల మందులు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని వైద్య పరికరాలను ఎప్పటికప్పుడు సరి చూసుకుంటూ మారుమూల గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సదుపాయాలు అందించాలని తెలిపారు అలాగే ఎల్లారెడ్డిపేట ప్రాథమిక కేంద్ర భవనంలో రెండు మండలాల వైద్య సిబ్బందికి కలిపి గర్భిణీ సేవలు మరియు అసంక్రమిత వ్యాధుల గురించి రివ్యూ మీటింగ్ నిర్వహించారు ఈ రివ్యూ మీటింగ్ లో గర్జనపల్లి, వీర్నపల్లి, నారాయణపూర్, బొప్పాపూర్, గొల్లపల్లి తదితర సబ్ సెంటర్స్ లలో వైద్య సదుపాయాలు మెరుగుపరుచుకోవాలని నమోదు అయిన గర్భిణీ స్త్రీలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ కొరకు ప్రోత్సహించాలని తెలిపారుఅలాగే అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం పూర్తి కొరకు ఇంకో నెల రోజుల లోపు 30 సంవత్సరాలు పైబడిన వాళ్లందరూ తమ తమ ఆశ ఏఎన్ఎం కార్యకర్తలు సంప్రదించి వారికి అధిక రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, స్త్రీలకు రొమ్ము క్యాన్సర్ మరియు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ వంటి వ్యాధులకు ముందస్తు నిర్ధారణ పరీక్షలు చేసుకొని వ్యాధిని అరికట్టుకోవాలని ప్రజలందరికీ తెలియజేయాలని ఆశ ఏఎన్ఎం కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.అలాగే ఈ వ్యాధులకు సంబంధించి అనుమానిత ప్రజలకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎల్లారెడ్డిపేట లేదా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సిరిసిల్ల నందు విచ్చేసి ఇంకా పై పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ చేయించుకోవాలని తెలిపారు.ఒకవేళ వ్యాధి నిర్ధారణ అయితే ఆ వ్యాధికి తగ్గట్టుగా అందరూ కూడా ప్రభుత్వ ఆసుపత్రుల నందు లేదా గ్రామీణ ప్రజలకు సబ్ సెంటర్ ఆశ ఏఎన్ ఎం కార్యకర్తల ద్వారా ప్రతినెల ఉచితంగా అందుబాటులోకి ఉంటాయని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత గారితో పాటు జిల్లా డేటా మేనేజర్ ఈ కార్తీక్ గారు, మండల వైద్యాధికారి డాక్టర్ సరియా అంజుమ్ డాక్టర్ బాలకిషన్ గారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచ తప్పక పాటించాలి

-ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ జిజ్వాన్ భాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 30 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ర్యాలీలకు, వాహనాలకు, మైక్, ప్రచార సామాగ్రి ముద్రణ అనుమతులలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, అట్టి నకళ్ల ప్రతులను భద్రపర్చుటకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎన్నికల నోడల్, జోనల్ అధికారులతో సాధారణ పరిశీలకులు నర్సింహా రెడ్డి, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లతో కలిసి ఎన్నికల ఏర్పాట్లు పై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు ఎంతో కీలకమని, ఎక్కడా ఏ చిన్న పొరపాటుకు తావులేకుండా జాగ్రత్తగా వ్యవహరించి సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తితో పాటు అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరణ పూర్తి అయిన పిదప , బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్కు, మెటీరియల్ పంపిణీ కి చేపట్టవలసిన చర్యలపై పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ తప్పని సరిగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, యం.సి.సి. బృందాలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ల ఉల్లంఘన జరుగకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున యం.సి.సి. నోడల్ అధికారి దశల వారిగా నివేదికలను సమర్పించాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘనపై ఏమైన ఫిర్యాదులు చేస్తే తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమీషనర్లు క్రమం తప్పకుండ అధికారులు, సిబ్బంది సమీక్షలు నిర్వహించుకోవాలని, పోలింగ్ నిర్వహించే సిబ్బందికి ర్యాండమైజేషన్ చేపట్టుటకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియను పూర్తిస్థాయిలో తప్పని సరిగా వెబ్ క్యాస్టింగ్ చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రత చర్యలు పటిష్టంగా చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా సాధారణ అబ్జర్వర్ ఎ. నర్సింహ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించిన తహాలోనే మున్సిపల్ ఎన్నికలను కూడా సమర్థవంతంగా, ప్రశాంత వాతావరణలో నిర్వహించుటకు కృషి చేయాలని, ఎన్నికల్లో పోటీలో నిలిచిన అభ్యర్థులు, రాజకీయ ప్రతినిధులు ఎన్నికల ప్రచారంలో చేస్తున్న ఖర్చులను ఎన్నికల నియమావళి ప్రకారం నమోదు చేసే విధంగా చూడాలన్నారు. అభ్యర్థులు రోజువారిగా ఖర్చు చేస్తున్న వివరాలను నిశితంగా పర్యవేక్షించాలన్నారు. ఆర్.ఓ.లు, ఎ.ఆర్.ఓ.లు, నోడల్, జోనల్ అధికారులు, సిబ్బంది క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాచి, సమన్వయంతో విదులు నిర్వహించాలని తెలిపారు.

## భాజపా బలపరిచిన 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా వడ్లాల శేఖర్ నామినేషన్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి 30 (ప్రజాజ్యోతి ):** బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మరియు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి మరియు బిజెపి ఎల్లారెడ్డిపేట మండలం ప్రధాన కార్యదర్శి శ్రీ నంది నరేష్ మరియు కృష్ణ హరి, ప్రజాప్రతినిధులు మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఫామ్--ఏ అందజేత

**పరకాల, జనవరి 30,(ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తరపున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సూచనల మేరకు హనుమకొండ కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ రవికి బీఆర్ఎస్ పార్టీ ఫామ్--ఏను అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎంపీపీ శ్రీనివాస రెడ్డి, దామెర మాజీ వైస్ ఎంపీపీ జాకిర్ అలి పాల్గొని పార్టీ తరపున ఫామ్--ఏను సమర్పించారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పార్టీ ప్రక్రియలను నిబంధనల మేరకు పూర్తి చేస్తున్నట్లు బీఆర్ఎస్ నేతలు